నోట్స్

# భాగం - 8 : విద్యా ఏజెన్సీలతో గల సంబంధం

**నిర్మాణం**

8.0 పరిచయం

8.1 అభ్యసనా లక్ష్యాలు

8.2 విద్యాపర చట్టాలు, విధివిధానాలు, సంక్షిప్త చరిత్ర

8.3 సర్వశిక్షా అభియాన్

8.4 సర్వశిక్షా అభియాన్ కింద ఏర్పాటయిన సంస్థలు

8.5 పాఠశాల - ప్రభుత్వ ఏజెన్సీలతో పరస్పర ప్రతిచర్యలు - ఉదాహరణలు

8.6 ఇతర ముఖ్యమైన విద్యా ఏజెన్సీలు

8.7 స్వచ్ఛంద ఏజెన్సీల పాత్ర

8.8 ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, సమాజ పాత్ర

8.9 సారాంశం

8.10 సంప్రదింపు గ్రంథాలు

8.11 అభ్యసన కృత్యాలు

## 8.0 పరిచయం

గత యూనిట్‌లోని బ్లాక్ - 1, 2లలో మీరు విద్యలో సమాజం, స్థానిక సమాజం పాత్ర, పాఠశాలలతో వారి సంబంధాలను గురించి నేర్చుకొని ఉన్నారు. ఉచిత, నిర్బంధ విద్య బాలల హక్కు చట్టం - 2009, పాఠశాలల్లో సదుపాయాల కల్పనకు ఆచరణీయంగా వర్తిస్తుంది. ఈ యూనిట్ పాఠశాలలు, వివిధ ఏజెన్సీల మధ్యగల సంబంధంపై దృష్టి సారిస్తుంది. పాఠశాలల కర్తవ్యాన్ని పెంపొందిస్తూ వాటిని బలోపేతం చేయడానికి ఈ ఏజెన్సీలు నిర్వహించే తమ పాత్రతోపాటుగా సమాజంలో అనుకూల మార్పును తేవడానికి ఉపాధ్యాయులు ఉత్రేరకాలుగా పనిచేస్తారని అందులోని ముఖ్యాంశాలను ఈ యూనిట్ తెలుపుతుంది.

## 8.1 అభ్యసనా లక్ష్యాలు

ఈ యూనిట్‌ను అధ్యయనం చేసిన తర్వాత మీరు

- వివిధ విద్యా ఏజెన్సీలు (స్వచ్ఛంద సంస్థలతో పాటు) పాఠశాలలతో వాటికిగల సంబంధాలను స్థూలంగా తెలియజేయగలరు.

- ఏజెన్సీలలో కొన్నింటితో పాఠశాల జరిపే పరస్పర ప్రతిచర్యల వివరాలు (ఉదాహరణకు గ్రాంటులు స్వీకరించుట, వార్షికకార్యాచరణ ప్రణాళికలను తయారుచేయుట) పేర్కొనగలరు.

## 8.2 విద్యాపర చట్టాలు, విధివిధానాల సంక్షిప్త చరిత్ర

వివిధ విద్యా ఏజెన్సీల గురించి వివరంగా తెలుసుకునేముందు, విద్యాపరమైన చట్టాలు, విధివిధానాల సంక్షిప్త చరిత్ర గురించి స్థూలంగా తెలుసుకోవడం ముఖ్యం – భారత రాజ్యాంగ నిర్మాతలు ఎలిమెంటరీ విద్యకుగల అధిక ప్రాధానత్యతను గుర్తించారు. అదే సమయంలో ఎలిమెంటరీ విద్యను ఒక చట్టబద్ధమైన హక్కుగా తయారుచేయడంలో అనేక సవాళ్ళను కూడా ఎదుర్కొన్నారు. అందువల్ల అధికరణం – 45, భారత రాజ్యాంగంలో ఇది చేర్చబడింది. దీని ప్రకారం, ఈ రాజ్యాంగం అమలుపరచబడిన నాటి నుండి 10 సం॥లు లోగా 14 సం॥లు పూర్తయ్యే వరకు పిల్లలందరికి ఉచిత, నిర్బంధ విద్యను కల్పించడానికి రాజ్యం కృషిచేయాలని పేర్కొంది. జాతీయ విద్యావిధానం 1968, 1986 మరియు కార్యచరణ పథకం – 1992 కూడా మళ్ళీ సార్వత్రిక ప్రాథమిక విద్య సాధనకు తమ నిబద్ధతను తెలిపాయి. సార్వత్రిక ఎలిమెంటరీ విద్యా సాధనకు (UEE) అనేక పథకాలు, కార్యక్రమాలు ప్రారంభించబడ్డాయి. వాటిలో నల్లబల్ల పథకం (OB), అనియత విద్య (NFE), ఉపాధ్యాయ విద్య (TE), మహిళా సమాఖ్య (MS) పథకాలు కూడి ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక విద్యాప్రాజెక్టు (APPEP), బీహార్ విద్యా ప్రాజెక్టు (BEP) రాజాస్థాన్‌లోని లోక్ జంబిష్ (LJP) ప్రాజెక్టు, ఉత్తర ప్రదేశ్‌లోని అందరికి విద్యా ప్రాజెక్టు (UPBEP), మధ్య ప్రదేశ్‌లోని శిక్షా కర్మి ప్రాజెక్టు (SKP), మధ్యాహ్న భోజన పథకం (MDM)/ప్రాథమిక విద్యాసహాయానికి జాతీయ పౌష్టికాహార పథకం, జిల్లా ప్రాథమిక విద్యా కార్యక్రమం DPEP ఇన్ని పథకాలు, కార్యక్రమాలు ప్రవేశపెట్టినప్పటికి UEE ఆశయసాధన ఇంకా నెరవేరలేదు.

1993లో సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు చెప్పింది. అదేమిటంటే, "ప్రతి పిల్లవాడు తాను 14 సం॥లు నిండేవరకు ఉచిత విద్యను పొందే హక్కును కల్గి ఉన్నాడని" పేర్కొంది. 1998 సం॥లో విద్యామంత్రులు UEE సాధనకు ఒక ఉద్యమరీతిలో కృషి చేయాలని తీర్మానించారు. దీనికి అనుగుణంగా 2001 సం॥లో ప్రభుత్వం సర్వశిక్ష అభియాన్ (SSA)ను ప్రారంభించింది. 2002 సం॥లో 86వ రాజ్యాంగ సవరణ చట్టం చేయబడింది. అది ఏమి చెబుతుందంటే "6 – 14 సం॥ల పిల్లలందరికి రాజ్యం ఉచిత, నిర్బంధ విద్యను చట్టం నిర్దేశించిన దానికి అనుగుణంగా పిల్లలందరికి కల్పించాలి" అని పేర్కొంది. ఈ రాజ్యాంగ సవరణ ప్రభావంతో 2009 సం॥లో పార్లమెంటు విద్యాహక్కు చట్టాన్ని తెచ్చింది. ఈ చట్టం 1వ ఏప్రిల్, 2010 సం॥ నుండి అమలులోకి వచ్చింది.

నోట్స్

## 8.3 సర్వశిక్షా అభియాన్ (SSA)

- **నేపథ్యం :** అనేక ప్రత్యామ్నాయాల ఫలితంగా భారతదేశంలో ఎలిమెంటరీ విద్యా సంస్థలు, విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్య పెరిగింది. అయినప్పటికి డ్రాప్ అవుట్ రేటు తక్కువ విద్యాసాధన స్థాయిల వంటి సమస్యలు ఇంకా వెంటాడుతూనే ఉన్నాయి. దీనికి తోడు వ్యవస్థా పరమైన సమస్యలు అయిన పాఠశాల ఫర్నిచర్ తగినంతగా లేకపోవడం, దీనావస్థలో పనిచేస్తున్న పాఠశాలలు అత్యధిక ఉపాధ్యాయ అనుపరిస్థితి, ఎక్కువ సంఖ్యలో ఉపాధ్యాయుల ఖాళీలు, అతి తక్కువ నాణ్యతగల విద్య, నిధులలేమి వంటి సమస్యలు చోటు చేసుకొన్నాయి. సంక్షిప్తంగా చెప్పాలంటే UEE ఆశయం అనగా 100% నమోదు మరియు పిల్లల చదువుకొన సాగింపు ఇంకా సాధించబడలేదు. ఈ అఘాధాన్ని పూడ్చడానికి ప్రభుత్వం 2001 సం॥లో SSAను ప్రారంభించింది.

- **SSA వివరాలు :** నిర్దిష్ట సమయంలో UEEసాధనకు భారతప్రభుత్వం చేపట్టిన అంత్యంత ముఖ్యమైన కార్యక్రమం SSA. ఇది పాఠశాల వ్యవస్థను సమాజం తనదిగా (ownership) భావించి UEE సాధనకు చేసే ప్రయత్నం SSA. కేంద్ర, రాష్ట్ర మరియు స్థానిక ప్రభుత్వాల మధ్య భాగస్వామ్యంతో చేపట్టింది. పంచాయితీరాజ్ సంస్థలు, పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీలు (SMCs), గ్రామ, పట్టణ మురికివాడల స్థాయి విద్యాకమిటీలు, తల్లిదండ్రులు – ఉపాధ్యాయుల సంఘాలు, తల్లులు – ఉపాధ్యాయ సంఘాలు, గిరిజన స్వయం ప్రతిపత్తి మండళ్లు, ఎలిమెంటరీ పాఠశాలలోగల ఇతర కింది స్థాయి (gross root level) ఏజెన్సీలను నిమగ్నం/భాగస్వాములను చేయడం SSA ఆశయాలలో ఒకటి. జాతీయ విద్యా విధానం కింద అనేక పథకాలు – ప్రాథమిక విద్యకు జాతీయ పోషకాహార పంపిణీ కార్యక్రమం (NPNSE) మహిళా సమాఖ్య (MS), జిల్లా ప్రాథమిక విద్యా కార్యక్రమం (DPEP), విద్యాహామీ పథకం (EGS), ప్రత్యామ్నాయ విద్య (AE), జనశాల వంటివి ప్రారంభించబడినాయి. ఈ పథకాలు, కార్యక్రమాలన్ని (SSA) ఫ్రేంవర్క్‌లలో సమైక్యం చేయబడినాయి

- **SSA మౌళిక లక్షణాలు :**

  **– సంస్థాగత సంస్కరణలు :** SSAలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవస్థ పనిచేసే తీరుపై వాటి దక్షత పెంచడానికి వాటితో సంస్కరణలు చేపట్టాలని నిర్ణయించాలి.

  **– సమాజం పాఠశాలను తమదిగా భావించుట (Community owner ship) :** ప్రభావ వంతమైన వికేంద్రీకరణ ద్వారా పాఠశాల ఆధారిత కార్యక్రమాలు చేపట్టి సమాజం పాఠశాలను తమదే అను భావనను కల్గి ఉండేటట్లు బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పంచాయితీరాజ్ సంస్థల మధ్య సహకారం అలాగే సమాజానికి జవాబు దారీ తనంతో, పారదర్శకతతో ఉండాలని SSA ఆశిస్తుంది.

- **సంస్థను బలోపేతం చేయడం :** జాతీయ, రాష్ట్ర, జిల్లాస్థాయి సంస్థలైన NUEPA (NIEPA) NCERT, NCTE, SCERT, DIET లను బలోపేతం చేయాలని SSA కోరుకుంటుంది.

- **ప్రధానమైన విద్యా పరిపాలనను మెరుగుపరుచుట :** సంస్థాపర అభివృద్ధి, నూతన విధానాలను చేర్చడం, తక్కువ ఖర్చు, ఎక్కువ దక్షతతో కూడిన విధానాన్ని అనుసరించడం, అత్యుత్తమ పద్ధతులను ఆచరించడం ద్వారా విద్యా పరిపాలనా యంత్రంగాన్ని మెరుగుపరచడం SSA ఉద్దేశం.

- **నివాస ప్రాంతాన్ని ఒక యూనిట్‌గా భావించి ప్రణాళిక రచన చేయడం :** SSA సమాజ ఆధారిత విధానాన్ని ఉపయోగించి నివాస ప్రాంతాన్ని (habitation) ఒక యూనిట్‌గా తీసుకొని ప్రణాళికలను రూపొందిస్తుంది. జిల్లాస్థాయి ప్రణాళికల రూపకల్పనకు నివాస ప్రాంత ప్రణాళికలే ఆధారం.

- **ఉపాధ్యాయుల పాత్ర :** SSA, ఉపాధ్యాయుల పాత్ర ప్రధానమైనది, సంక్లిష్టమైనదిగా గుర్తించి వారి అభివృద్ధి అవసరాలపై దృష్టిసారించింది. అందుకోసం బ్లాక్ రిసోర్స్ కేంద్రాలు (BRCs)(మనరాష్ట్రంలో మండల రిసోర్సు కేంద్రాలు – (MRCs)), క్లస్టర్ రిసోర్సు కేంద్రాలు (CRCs) ఏర్పాటు, సుశిక్షుతులైన అర్హతగల ఉపాధ్యాయుల ఎంపిక, విద్యా ప్రణాళిక, సంబంధింత సామాగ్రి రూప కల్పనలో ఉపాధ్యాయులను భాగస్వాములను చేయడం ద్వారా వారి అభివృద్ధికి అవకాశాలు కల్పించుట, తరగతి ప్రక్రియలపై దృష్టి కేంద్రీకరించుట మరియు ఉత్తమసంస్థలకు ఉపాధ్యాయులను సందర్శింప జేయుట వంటి వాటి ద్వారా ఉపాధ్యాయులలో మానవ వనరులను అభివృద్ధి చేసేందుకు తగిన విధంగా ప్రణాళికను రూపొందించడం

- **జిల్లా ఎలిమెంటరీ విద్యా ప్రణాళికలు :** SSA ఫ్రేంవర్క్ ప్రకారం ప్రతిజిల్లా ఒక జిల్లా ఎలిమెంటరీ విద్యా ప్రణాళికను తయారుచేయాలి. ఆ ప్రణాళికలో ఎలిమెంటరీ విద్యారంగానికి అవసరమైన పెట్టుబడులను ప్రతిబింబించాలి. ప్రతి జిల్లా, ప్రతి సంవత్సరం ప్రాధాన్యతల వారిగా కార్యక్రమాలను ఎంపిక చేసి వార్షిక క్రియాశీలక ప్రణాళిక మరియు బడ్జెట్ (AWPB)ను తయారుచేయాలి.

- **RTE మరియు SSA :** 2009 సం॥లో భారతదేశ పార్లమెంటు విద్యాహక్కు చట్టం (RTE Act) చేసింది అందులో "6 – 14 సం॥ల వయస్సుగల పిల్లలందరికి ఉచిత, నిర్బంధ విద్యను అందించడం రాజ్యం యొక్క నిబద్ధత" అని పేర్కొనబడింది. విద్యాహక్కు చట్టాన్ని అమలు పరచడానికి SSA ఒక వాహకం/సాధనంగా ఉపయోగపడుతుంది. అనిల్ బోర్దియా కమిటీ నివేదిక ఆధారంగా రూపొందించిన SSA దార్శనికత, వ్యూహాలు, నియమాలు ఇప్పుడు విద్యాహక్కు చట్టంతో ముడిపడి ఉన్నాయి.

## 8.4 సర్వశిక్షా అభియాన్ కింద ఏర్పాటయిన సంస్థలు

**బ్లాక్ రిసోర్సు కేంద్రాలు (Block Resource Centres) :**

మన రాష్ట్రంలో వీటిని మండల వనరుల కేంద్రాలు (Mandal Resource Centres) గా పిలుస్తారు. ఇవి జిల్లావిద్యా శాఖాధికారితో (DEO) బ్లాక్ విద్యాధికారి BEO (మనరాష్ట్రంలో మండల విద్యాధికారి MEO తో అనుసంధానించబడి పనిచేస్తాయి. ప్రతి BRC/MRCలో 5 – 7 గురు సిబ్బంది ఉండి వారు క్లస్టర్ రిసోర్సు కేంద్రాలతో (CRCs) సమన్వయం చేస్తూ తమ పాత్రలను/విధులను నిర్వహిస్తారు.

**BRCల పాత్రం :**

ఎ) ఎలిమెంటరీ పాఠశాల ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణను ఇవ్వడం

బి) పాఠశాలల కర్తవ్యాన్ని మెరుగుపరుచుటకు, వాటిని నిర్వహించుటకు CRCలకు సహకార మందించడం

సి) విద్యాహక్కును అమలు పరుచుటకు అర్హతగల రిసోర్సు వ్యక్తులు, స్థానిక సంస్థలు మరియు ప్రభుత్వేతర సంస్థల (NGOs)తో కలిసిపని చేయడం

డి) క్రమానుగతంగా (regular) BRC సిబ్బంది పాఠశాలలను పర్యవేక్షించడం వారు పరిశీలించిన అంశాలను CRC సిబ్బందితో పంచుకోవడం, అలాగే వారికి ప్రణాలిక రచన, శిక్షణ, గుణాత్మక విద్యను అందించడంలో సహాయపడడం.

**క్లస్టర్ రిసోర్స్ కేంద్రాలు (CRC Cluster Resource Centres) :**

ఇవి పాఠశాలలతో సంబంధమున్న అన్ని విద్యా ఏజెన్సీలతో ప్రత్యక్ష సంబంధాన్ని కల్గి ఉంటాయి. DEO, BEOలతో సన్నిహితంగా కలిసి పని చేస్తాయి. CRCలు ప్రధానంగా పూర్తి హంగులున్న పాఠశాల, దాని పరిధిలోగల 15 – 20 ఎలిమెంటరీ పాఠశాలలను కలిగి, అన్నింటికి అందుబాటులోగల కేంద్రంగా గల పాఠశాల CRC గా గుర్తింపబడుతుంది. ఎక్కువ సంఖ్యలో పాఠశాలలు దీని పరిధిలో ఉండే అదనపు సిబ్బందిని నియమించాలి.

**CRC ల పాత్ర :**

ఎ) క్రమానుగతంగా పాఠశాలలను సందర్శించుట, తరగతి గది స్థాయిలో ఉపాధ్యాయులకు విద్యాపరమైన సహాయం అందించడం.

బి) పాఠశాల వయస్సుగల పిల్లలందరిని దగ్గరి పాఠశాలలో తప్పకుండా చేర్పించడం.

సి) పరిహార బోధన, ప్రత్యేక విద్యతో ప్రత్యేకించి ఉపాధ్యాయులకు శిక్షణను ఇవ్వడం

డి) ఆక్లస్టర్‌లోని పాఠశాలల్లో పిల్లల నమోదు, చదువుకొనసాగింపును ప్రోత్సహించడం.

ఇ) SMC లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సమానం అర్హతగల రిసోర్సు వ్యక్తులతో పరస్పర ప్రతి చర్యలో జరుపుతూ పాఠశాల నిర్వహణను మెరుగు పరుచుటకు చొరవ తీసికోవడం.

## 8.5 పాఠశాల ప్రభుత్వ ఏజెన్సీలతో పరస్పర ప్రతిచర్యలు - ఉదాహరణలు :

**వార్షిక క్రియాశీల ప్రణాళిక మరియు బడ్జెట్ (AWPB)**

SSA అవసర ఆధారిత (need based), భాగస్వామ్య (participative) ప్రణాళికను కోరుకుంటుంది. విద్యా హక్కు చట్టం సెక్షన్ 21 ప్రకారం, ప్రైవేటు అక్వడెర్ పాఠశాలలు మినహా అన్ని పాఠశాలల్లో పాఠశాల యజమాన్య కమిటీలు (SMCs) ఏర్పాటుకావాలి. పాఠశాలకు వచ్చిన నిధుల ఆధారంగా SMC పాఠశాల అభివృద్ధి ప్రణాళిక (SDP)ను చేయవలసి ఉంది. (SDP) ని తయారుచేయడానికి ఒక కోర్‌టీం అనగా ప్రధానోపాధ్యాయుడు, ఎంపిక చేసిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, NGO ప్రతి నిధులతో ఏర్పాటు చేయాలి. SDP సూక్ష్మ ప్రణాళిక ప్రక్రియతో ప్రారంభం అవుతుంది. ఈ సూక్ష్మ ప్రణాళిక పాఠశాల క్యాచ్‌మెంట్ ఏరియా (catchment area)తో గల అన్ని నివాస ప్రాంతాలకు కలిపి ఉంటుంది. పాఠశాల స్థాయిలో SDP తయారైన తర్వాత అని బ్లాక్/మండల స్థాయి టీంల సలహా సంప్రదింపులతో, క్లస్టర్‌స్థాయి యూనిట్‌లు వాటిని సమీక్షిస్తాయి (appraise) జిల్లా యూనిట్, బ్లాక్/మండల స్థాయి ప్రణాళికలను సమీక్షించి చివరకు జిల్లా స్థాయి ప్రణాళికను రూపొందిస్తుంది. జిల్లా వార్షిక ప్రణాళిక, అంతరాలు (gaps), వనరుల లభ్యతపై ఆధారపడి జిల్లాలకు అవసరమైన ప్రణాళిక రూపొందాలి వార్షిక ప్రణాళిక తయారీకి అన్ని స్థాయిలలో గల వ్యక్తులకు తగిన సామర్థ్యాలు ఉండాలి. ఈ సామర్థ్యాలను జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో పెంపొందించవలసిన అవసరం ఉంది. BRC/MRC, CRCలను నిమగ్నం చేసి గుణాత్మక ప్రణాళికను రూపొదించాలి. SMCలచే చక్కటి ప్రణాళిక తయారుచేయడానికి వారిలో సామర్థ్యాలను పెంపొందించాలి.

**గ్రాంటుల/నిధుల స్వీకరణ (Receipt of grants) :**

చక్కటి కర్తవ్య నిర్వహణకు ఒక పాఠశాల వివిధ రకాల గ్రాంటులను SSA నుండి స్వీకరిస్తుంది. SSA ద్వారా పాఠశాల స్వీకరించే కొన్ని ముఖ్యమైన గ్రాంటులు/నిధులను సంగ్రహంగా ఈ కింది విధంగా పేర్కొనడం జరిగింది.

| గ్రాంటురకం | వివరాలు | స్వీకరించే మొత్తం డబ్బు |
|---|---|---|
| టీచరు గ్రాంటు | టీచరు గ్రాంటు ప్రతి సంవత్సరం ఉపాధ్యాయులందరికి ఇవ్వబడుతుంది. దీనిని వారు విద్యార్థి కేంద్రిత, ఆహ్లాద కరమైన తరగతిగది ప్రక్రియ నిర్వహణకు | ప్రతి సం॥ రూ. 2.500/-ప్రాథమిక ఉన్నత ప్రాథమిక దశలకు ఇవ్వబడుతుంది. |

నోట్స్

| గ్రాంటురకం | వివరాలు | స్వీకరించే మొత్తం డబ్బు |
|---|---|---|
| | గాను స్థానికంగా లభించే తక్కువ ఖర్చుగల సామగ్రి ఖర్చులేని సామాగ్రిని సమీకరించి స్వంతంగా బోధనాభ్యసన సామాగ్రిని పెంపొందించాలి. | |
| పాఠశాలగ్రాంటు (VEC/SMC ల ద్వారా మాత్రమే ఖర్చు చేయాలి) | ప్రతి సం॥ అన్ని ప్రభుత్వ, ప్రభుత్వ ఏడెడ్ పాఠశాలకు అందివ్వబడుతుంది. ఈ గ్రాంటును పనిచేయని ఉపకరణాల స్థానంలో పనిచేసే ఉపకరణాలను తీసుకొని రావడం (replacement) మరియు ఇతర రికరింగ్ ఖర్చును నిత్య ఉపయోగించే వస్తువులు (consumables) ఆట సామాగ్రి కొనగోలు కోసం వినియోగించాలి. | రూ. 5000/- ప్రతి ప్రాథమిక పాఠశాలకు ప్రతి సం॥ మరియు రూ. 7000/- ప్రతి ప్రాథమికోన్నత పాశాలకు ప్రతి సం॥ ఒకే ప్రాంగణంలో పని చేస్తున్న ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు పనిచేస్తున్నా వాటిని విడివిడిగానే పరిగణిస్తారు. |
| పాఠశాల మెయింటెనెన్స్ గ్రాంటు (SMG) (SMC/VEC) మాత్రమే వినియోగించాలి | పాఠశాల మెయింటెనెన్స్ గ్రాంటు ప్రతి సం॥ ప్రస్తుత పాఠశాల భవనాలను బాగుచేయడం (repairs) ఇతర మౌళిక వసతులను, సౌకర్యాలను ఎప్పటికప్పుడు నిత్యనవీన కరించడం చేయాలి | 3 తరగతి గదులున్న ప్రతి పాఠశాలకు గరిష్టంగా రూ. 5000 3 గదుల కంటె ఎక్కువగా ఉన్న పాఠశాలలకు గరిష్టంగా రూ. 10,000 సం॥న ప్రతి పాఠశాలకు అయితే మొత్తం అర్హత రూ. 7500 ప్రతి పాఠశాలకు ప్రతి సం॥ నిబంధన వర్తిస్తుంది) గ్రాంటు ఇవ్వబడుతుంది. |
| ఫర్నీచర్ (VEC/SMC ల ద్వారా సేకరించాలి). | ఫర్నీచర్‌లేని ప్రస్తుత ప్రభుత్వ ఉన్నత ప్రాథమిక పాఠశాలలకు కింది నిబంధనలకు (conditions)అనుగుణంగా ఫర్నీచర్ అందివ్వబడుతుంది.<br>గ్రాంటును SSA కింద 2001 సం॥ నుండి కొత్తగా స్థాపించబడిన ఉన్నత ప్రాథమిక ప్రాథమిక పాఠశాలకు వినియోగించరాదు. ఎందుకంటే వాటిని రూ. 50,000/- ప్రారంభ దశలోనే ఫర్నిచర్ కొనుగోలుకు ఇస్తారు. | ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని ప్రతి పిల్లవానికి రూ. 500/- చొప్పున ఒకేసారి గ్రాంటు ఇవ్వబడుతుంది. |

| గ్రాంటురకం | వివరాలు | స్వీకరించే మొత్తం డబ్బు |
|---|---|---|
| గ్రంథాలయం | గ్రంథాలయాలు లేని ప్రస్తుత ప్రభుత్వ పాఠశాలకు మాత్రమే ఈ గ్రాంటు ఇవ్వ బడుతుంది. నూతనంగా ప్రారంభించే ప్రాథమిక ఉన్నత ప్రాథమిక పాఠశాలలకు ఈ గ్రాంటును ఇవ్వరు. ఎందుకంటే ఇవి బోధనాభ్యసన ఉపకరణాల (TLE) గ్రాంటు నుండి వీటికోసం వినియోగించు వినియోగించుకోవచ్చు. | ప్రతి ప్రాథమిక పాఠశాలకు రూ. 3000/- చొప్పున ఉన్నత ప్రాథమిక పాఠశాలకు రూ. 10,000/- చొప్పున ఒకేసారి గ్రాంటు ఇవ్వబడుతుంది.<br><br>ఒకవేళ సంగ్రహ (composite) ఎలిమెంటరీ పాఠశాల అయితే దానికి రూ. 13000/- ఒకేసారి గ్రాంటు అందివ్వబడుతుంది. |

**మానిటరింగ్ మరియు పాఠశాలలకు సహకారం**

ప్రతిబ్లాకు/మండల విద్యాధికారి, ఒక అసిస్టెంట్ విద్యాధికారితో టీం ఏర్పాటు అవుతుంది. ఈ టీం ప్రతి సం॥ ప్రతి పాఠశాలను కనీసం రెండు సార్లు సందర్శించాలి. పాఠశాల సందర్శనలో వారు ఉపాధ్యాయులు / ప్రధానోపాధ్యాయులు నిర్వహిస్తున్న రికార్డులు, పాఠశాల భావనం పరిస్థితి, విద్యార్థులకు సీట్లు అమరిక వంటి అంశాలను గమనించాలి. రక్షిత త్రాగునీటి సౌకర్యం, మూత్రశాలల వినియోగం, మధ్యాహ్నం భోజనానికి వంటగది వినియోగం, పాఠశాల ప్రహరీ గోడ వంటి వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

BRC/MRC, CRC సిబ్బంది క్రమానుగతంగా పాఠశాలలను సందర్శించి, ఉపాధ్యాయులకు విద్యా ప్రణాళికాంశాలపై ప్రత్యేకించి సిలబస్ పూర్తి చేయడం, పాఠ్యపుస్తకాలు, ఇతర సామాగ్రి వినియోగిస్తున్న వారు, బోధనాభ్యసన సామాగ్రి (TLM)ను అభివృద్ధి పరుచుటలో ఉపాధ్యాయులకు సహాయం, నిరంతర సమగ్ర మూల్యాంకనం అమలులో సహకారం అందించాలి.

**జిల్లా విద్యా సమాచార వ్యవస్థ ద్వారా (District Information System for Education (DISE)) :**

**డాటాను సేకరించుట, వినియోగించుట :**

జిల్లా విద్యా సమాచార వ్యవస్థ (DISE) ఒక పాఠశాల ఆధారిత సాంఖ్యక వ్యవస్థ. దీనిని జాతీయ విద్యా ప్రణాళిక, పరిపాలన సంస్థ (NIEPA) (ప్రస్తుతం జాతీయ విద్యా ప్రణాలిక పరిపాలనా విశ్వవిద్యాలయం NUEPA గా పిలువబడుతుంది.) చొరవ, యూనిసెఫ్ (UNICEF) సహకారంతో 1995లో ప్రవేశపెట్టిబడింది. 'డైస్' వివిధ చరాలు (Variables) అనగా నమోదు (బాలురు/బాలిక/ SC/ST) మౌళిక వసతులు (గ్రంథాలయం, బాల బాలికలకు ప్రత్యేక మూత్రశాలలు, సాధారణ మూత్రశాలలు, ఆటస్థలం త్రాగునీటి సౌకర్యం మొదలగున్నవి) ఉపాధ్యాయుల, పారాటీచర్ల సంఖ్య,

విద్యార్థుల ప్రవాహం (students flow) బోధనా భాష వంటి వాటిపై పాఠశాల ఆధారిత డాటాను అందజేస్తుంది.

ప్రతి పాఠశాల పూర్తి సమాచారంపై అనగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల మౌళిక వసతులపై పూర్తి వివరాలను సేకరించే విలువైన దత్తాంశం వనరు 'డైస్'. దీని ద్వారా సేకరించే సమాచారం/దత్తాంశం జిల్లాలకు, రాష్ట్రానికి తయారుచేసే వార్షిక క్రీయాశీలక ప్రణాళిక, బడ్జెట్ రూపకల్పనలో కీలక పాత్ర వహిస్తుంది. ప్రతి పాఠశాల తాము పూర్తి చేసే ఫార్మట్, దానిని పూర్తి చేయడానికి అవసరమైన దత్తాంశం (data) అందజేయడం ఒక ముఖ్యమైన కృత్యం దానిని పూర్తి చేయుటలో "డైస్‌డాటా" దోహద పడుతుంది. పాఠశాలల నుండి సేకరించి ప్రాథమిక డాటాను (BRC/MRC) కో ఆర్డినేటర్ పరిశీలిస్తారు. సంపూర్ణంగా (complete shape) ఉండేటట్లు తగిన సూచనలిచ్చి మెరుగు పరుస్తారు. తర్వాత ఈ డాటా జిల్లా EMIS ఇంచార్జ్‌గారికి/డిపిఇపి ప్రాజెక్టు కో ఆర్డినేటర్ గారికి పంపించబడుతుంది. అదే తరహాలో గ్రామం గురించిన డాటాను కూడా సేకరించి జిల్లాకు పంపిస్తారు. ఈ విధంగా సేకరించిన డాటా జిల్లా స్థాయిలో మొదట కంప్యూటరీకరించబడి, విశ్లేషించబడుతుంది. రాష్ట్ర స్థాయిలో ప్రత్యేకంగా రూపొందించిన సాఫ్ట్ వేర్‌ను ఉపయోగించి జిల్లాస్థాయి డాటా అంత సాధారణీకరించబడుతుంది (Aggregate) డాటా అంతా కీలక నిష్పాదన సూచికల ఆధారంగా విశ్లేషించబడి ప్రగతిని గణాంకాల ద్వారా తెలియజేస్తారు.

**నియామకం – శిక్షణ :**

కేంద్రప్రభుత్వం జాతీయ ఉపాధ్యాయ విద్యామండలి (NCTE)ని అకడమిక్ అధికార సంస్థగా నోటిఫై చేసింది. ఒక వ్యక్తి ఉపాధ్యాయుడుగా ఎంపిక కావడానికి కనీస అర్హతలను నిర్ధారిస్తుంది. జిల్లా విద్యాశిక్షణ సంస్థలు ((DIETs), BRC/MRC లు, CRC లు విద్యా విషయక వనరులుగా, కేంద్రాలుగా పనిచేస్తాయి. డైట్ అధ్యాపకులు వృత్తి పూర్వక, వృత్యంతర శిక్షణను ఇస్తారు. BRC/ MRC, CRC ల కోఆర్డినేటర్లు వృత్యంతర శిక్షణ నిస్తారు. పాఠశాలలకు వెళ్ళి అక్కడే సహకారం అందిస్తారు.

## 8.6 ఇతర ముఖ్యమైన విద్యా ఏజెన్సీలు

**జాతీయ విద్యా పరిశోధన శిక్షణా మండలి (NCERT)**

భారత ప్రభుత్వం 1961 సం॥లో స్వతంత్ర ప్రతిపత్తిగల NCERT ని ఏర్పాటు చేసింది. ఈ సంస్థ పాఠశాల వివిధ నాణ్యతను పెంపొందించడానికి విధివిధానాలు, కార్యక్రమాలు రూపొందించడంలో సలహాలు ఇస్తూ, సహాయ, సహకారాలను అందిస్తుంది. UEE ఆశయ సాధనలో ఒక నోడల్ ఏజెన్సీగా పనిచేస్తుంది. ఈ కింది లక్ష్యాలను సాధించడానికి రాష్ట్ర విద్యాశాఖలు, విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వేతర సంస్థలు (NGO), ఇతర విద్యాసంస్థలలో నెట్‌వర్క్‌ను ఏర్పరుచుకుంటుంది.

ఎ) పాఠశాలలకు, ఉపాధ్యాయులకు పాఠ్యపుస్తకాలు, వనరుల సామాగ్రిని తయారుచేయడం.

బి) నూతన, వినూత్న విద్యాయుక్తులను, ఆచరణలను (practices) పెంపొందించడం

సి) ఉపాధ్యాయులకు శిక్షణా కోర్సులను నిర్వహించడం.

NCERT 1988లో జాతీయ విద్యాప్రణాళికా చట్రం (NCF) తో ముందుకు వచ్చింది. జాతీయ విద్యా విధానం – 1986 విద్యాపాలసీలను విద్యలో వస్తున్న మార్పులను/ధోరణులను క్రమానుగతంగా (periodical) సమీక్ష చేయాలని వ్యక్తం చేయగా అందుకు ప్రతి స్పందనగా NCF - 1988 ప్రచురింపబడింది. ఆతర్వాత NCF - 2000, NCF - 2005 లు ప్రచురింపబడినాయి. విద్యాప్రణాళికను డిజైను చేయడం, పాఠ్యపుస్తకాల రూపకల్పన, తరగతి బోధనపై NCF (national curiculum frame work) ఒక చట్రాన్ని రచించింది.

ఉచిత, నిర్బంధ విద్యకు బాలల హక్కుల చట్టం – 2009 కింద NCERT జాతీయ స్థాయిలో ఒక అకడమిక్ అధికార సంస్థగా గుర్తింపు పొందింది. ఈ హోదాలో NCERT ఎలిమెంటరీ విద్యకు విద్యాప్రణాళిక, మూల్యాంకనా విధానాన్ని రూపొందిస్తుంది. అలాగే జాతీయ విద్యా ప్రణాళికా చట్రాన్ని ఏర్పాటు చేస్తుంది.

**జాతీయ ఉపాధ్యాయ విద్యామండలి (National Council for Teacher Education (NCTE)):**

ఉపాధ్యాయ విద్యకు సంబంధించిన అన్ని అంశాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాలను ఇచ్చేందుకు ఒక సలహా సంస్థ (advistry body)గా 1973లో స్థాపించిబడింది. NPE - 1986 రూపొందిన తర్వాత NCTE కి 17వ ఆగస్టు 1995న చట్టబద్ధత కల్పించబడింది. ఉపాధ్యాయ విద్యలో సమూల సంస్కరణలు చేపట్టేందుకుగాను NCTE కి అధికారం ఇచ్చేందుకు చర్యలు తీసుకోబడినవి. విద్యాహక్కు చట్టం కింద ఒక వ్యక్తి ఉపాధ్యాయుడుగా నియమింపబడుటకు కావలసిన కనీస అర్హతలను నిర్ణయించేందుకు NCTE ఒక అధికార సంస్థగా గుర్తించబడింది.

**NCTE పాత్ర :**

ఎ) ఈ కింది వాటి ద్వారా ఉపాధ్యాయ విద్యను ప్రణాళికా బద్ధంగా, సమన్వయం ద్వారా అభివృద్ధి చెందించడం.

i) వృత్త్యంతర శిక్షణా కార్యక్రమాలను విద్యా ప్రణాళికను రచించడం

ii) శిక్షణా కార్యక్రమాలను పర్యవేక్షించడం (monitoring)

iii) ఉపాధ్యాయ విద్యలో వినూత్న విధానాలకు చొరవ తీసుకొనడం

బి) ఉపాధ్యాయ విద్యావ్యవస్థలో సరైన నియమ, నిబంధనలు, ప్రమాణాలు పాటించేటట్లు చూడడం.

సి) పూర్వ ప్రాథమిక, ప్రాథమిక ద్వితీయ సీనియర్ సెకండరీ పాఠశాలల్లో అనియత విద్య,

పార్ట్ టైంవిద్య, వయోజన విద్య, దూర విద్య (కరస్పాండెన్స్) కోర్సులకు బోధించే వ్యక్తులకు శిక్షణ, పరిశోధనా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం.

**బాలల హక్కుల రక్షణకు జాతీయ కమీషన్ (NCPCR - national commission for protection of child rights) :**

ఇది మార్చ్ 2007 సం॥లో బాలల హక్కుల రక్షణకు కమీషన్ చట్టం – 2005 కింద స్థాపించబడింది. జాతీయ స్థాయిలో NCPCR రాష్ట్ర స్థాయిలో SCRCRలు భారత రాజ్యాంగంలో పేర్కొన్న పిల్లల హక్కులకు అనుగుణంగా చట్టాలు (laws) విధివిధానాలు (policies) కార్యక్రమాలు రూపొందించిన్నట్లు పాలనా యంత్రాంగం అమలు చేయునట్లు చూడాలి.

విద్యా హక్కు చట్టం (RTE Act) – కింది NCPCR పాత్ర కింది విధంగా ఉంది

ఎ) పిల్లవాని విద్యాహక్కును పర్యవేక్షించడం.

బి) ఉచిత, నిర్బంధ విద్యకు సంబంధించిన పిల్లల హక్కులపై వచ్చే ఫిర్యాదులపై విచారణను చేపట్టడం.

సి) ప్రత్యేక అవసరాలుగల పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం, పిల్లల రక్షణ, పిల్లలకు ఒత్తిడుల నుండి రక్షణ, నిరుపేద, అనునుకూల పిల్లలు, న్యాయ సహాయం పొందేపిల్లలు, బాలనేరస్తులు, అనాధపిల్లలు, జైలుశిక్షను అనుభవిస్తున్న తల్లిదండ్రుల పిల్లలు మొదలగు వారికి సంబంధించిన అంశాలపై అమలుచేసే విద్యా కార్యక్రమాలు చేపట్టటంలో విద్యా ఏజెన్సీలు, ఇతర భాగస్వాములకు సలహాల నివ్వడం

డి) వివక్షతను నిషేధించడం, శారీరక దండన నిషేధం మరియు పాఠశాలలో పిల్లలను మానసికంగా వేధించుట (mental harassment) వంటి అంశాలను అమలు పరచుటలో నియమాలు పాటించునట్లు చూడడం, తగిన చర్యలు తీసుకోవడం.

**రాష్ట్ర విద్యా శిక్షణా పరిశోధనా మండలి (State Council of Educational Research and Training (SCERT)) :**

రాష్ట్ర స్థాయిలో పాఠశాల విద్యారంగంలో నాణ్యతను పెంపొందించడం (SCERT) యొక్క ముఖ్యమైన కర్తవ్యం. అది నిర్వహించే కృత్యాల ముఖ్యమైన ఆశయం పాఠశాల విద్యారంగంలో పనిచేసే ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమాలు, వర్క్ షాప్‌ల ద్వారా ఉపాధ్యాయయులలో వినూత్నతను వెలికితీయడం. (SCERT) ప్రధాన కర్తవ్యాలు కింది విధంగా ఉన్నాయి.

- ఉపాధ్యాయులు, పరిపాలకులు, ఉపాధ్యాయ బోధకులను వృత్యంతర శిక్షణను ఇవ్వడం
- నూతన విద్యా యుక్తులు, పద్ధతులును అమలుపరచడం.
- డైట్‌లను సమన్వయ పరుస్తూ, వాటికి దిశానిర్దేశం చేయడం

- వివిధ శిక్షణా కార్యక్రమాలకు బోధనాభ్యసన సామాగ్రిని రూపొందించి ప్రింట్ చేయించడం.
- NCERT, NUEPA లతో పాటు, వివిధ రాష్ట్రాల మండళ్ళతో సమన్వయం కల్గిఉండడం.

**బాలల హక్కుల రక్షణకు రాష్ట్ర కమిషన్ (state commission for protection of child rights - SCPCR)**

రాష్ట్ర స్థాయిలో, బాలల హక్కులను కాలరాస్తే వాటిపై విచారణ చేసేందుకు రాష్ట్రస్థాయిలో SCPCR ఒక ముఖ్యమైన ఏజెన్సీ. ప్రతిరాష్ట్రంలో SCPCR లు బాలల హక్కుల రక్షణ కమీషన్ చట్టం – 2005 ప్రకారం ఏర్పాటు చేయబడినవి. ప్రతిరాష్ట్రంలో బాలల హక్కులను కాపాడుటకు, వాటి రక్షణను ప్రోత్సహించడం కోసం ఇవి స్థాపించబడినాయి. ఈ కమీషన్‌లో ఒక ఛైర్‌పర్సన్, ఆరుగురు సభ్యులు ఉంటారు. వారిలో ఒక మహిళ తప్పనిసరిగా ఉండాలి. ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వానికి వార్షిక నివేదిక సమర్పించడంతో పాటు కొన్ని సమస్యలపై ప్రత్యేక నివేదికలు ఇచ్చి వాటిపై శ్రద్ధ వహిస్తుంది.

**జిల్లా ఎలిమెంటరీ విద్యాధికారి (district elementary education offcer - DEEO) :**

జిల్లాలో ఎలిమెంటరీ విద్యాపాలనకు ఇంచార్జిగా DEEO వ్యవహరిస్తాడు. అతడు/ఆమె నిర్వహించే కొన్ని ప్రధాన విధులు

ఎ) వారి పరిధిలో 14 సం॥లు నిండేవరకు గల పిల్లలందరి రికార్డును నిర్వహించడం

బి) జిల్లాలోని పాఠశాల లన్నింటిని సందర్శించడం, వాటిని పర్యవేక్షిస్తూ అవి నియమ నిబంధనలకు, ప్రమాణాలకు అనుగుణంగా పనిచేసేటట్లు చూడడం.

సి) జిల్లాలోని పాఠశాలలు, ఉపాధ్యాయులు పనిచేసేటట్లు చూడడం.

డి) ఉపాధ్యాయుల నియమకాలు, బదిలీలు, రేషనలైజేషన్ ప్రక్రియలను చేపట్టడం

ఇ) సిబ్బంది సీనియారిటి తయారీ, పదోన్నతులు, ఫిర్యాదులు, 5వ తరగతి పరీక్ష, ఇతర ప్రాధాన్యత కేసులను చేపట్టడం.

ఎఫ్)పాఠశాలకు గ్రాంట్ ఇన్ ఏయిడ్ అందజేయడం

**జిల్లా విద్యా శిక్షణా సంస్థలు (district institutes of education and training-DIETs) :**

జాతీయ విద్యా విధానం – 1986 (NPE- 1986) కింద ఉపాధ్యాయ విద్యపై కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 1989లో డైట్‌లను ఏర్పాటు చేయుటకు నిధులను కేటాయించింది. ఈ డైట్‌ల ఉద్దేశం ఎలిమెంటరీ విద్య, వయోజన విద్యారంగాలలో కిందిస్థాయి (grossroot level)లో వివిధ వ్యూహాలు, కార్యక్రమాలను విజయవంతంగా అమలుపరిచేందుకు సంబంధిత ఉపాధ్యాయులు, వ్యక్తులకు ఎకడమిక్, రిసోర్స్ సహకారం అందించడం. ఇవి జిల్లా విద్యాబోర్డుల కింద పనిచేస్తాయి. డైట్‌లు జాతీయ రాష్ట్ర,

జిల్లా, డివిజన్ స్థాయిలో గల విద్యాఏజెన్సీలు, NGOలతో దగ్గరి సంబంధాలను కలిగి ఉంటాయి. డైట్‌లు సంవత్సరం అంతాపని చేస్తాయి. ఇవి ప్రధానంగా రెసిడెన్షియల్ సంస్థలు

**డైట్‌ల పాత్ర :**

ఎ) ఎలిమెంటరీ మరియు వయోజన విద్యారంగంలో సార్వత్రికత, గుణాత్మకతను పెంపొందించుటకు వృత్తిపూర్వక శిక్షణను మరియు కింది గ్రూప్‌లకు వృత్యంతర శిక్షణను ఇస్తుంది.

(i) ఎలిమెంటరీ పాఠశాలల ఉపాధ్యాయులు

(ii) ప్రధానోపాధ్యాయుడు, పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, బ్లాక్/ మండలస్థాయి వరకుగల విద్యాశాఖ అధికారులు

(iii) అనియత విద్య, వయోజన విద్య బోధకులు, సూపర్ వైజర్‌లు

(iv) జిల్లా విద్యాబోర్డు సభ్యులు, VEC/SMC సభ్యులు, స్థానిక సమాజ నాయకులు

బి) డైట్ బయటి కేంద్రాలలో పైన తెలిపిన గ్రూప్‌లకు అవసరమైన కార్యక్రమాలను నిర్వహించుటకు రిసోర్స్ వ్యక్తులను నిమగ్నం చేయడం

సి) జిల్లాలోని ఎలిమెంటరీ, వయోజన విద్యావ్యవస్థలకు ఎకనామిక్, రిసోర్సు సహకారం అందించడం

డి) ఎలిమెంటరీ, వయోజన విద్యారంగాలలో లక్ష్యాల సాధనకు జిల్లాలో ఏర్పడే ప్రత్యేక సమస్యలకు కార్యపరిశోధన చేపట్టడం.

## 8.7 స్వచ్ఛంద ఏజెన్సీలు/సంస్థలు పాత్ర

SSA విద్యాహక్కు చట్టం ప్రవేశపెట్టక పూర్వం నుంచే విద్యా విస్తరణలో స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వేతర సంస్థలు (NGOs) గుర్తింపదగిన పాత్రను పోషిస్తున్నాయి. స్వచ్ఛంద సంస్థలు చేసేసేవల ప్రయత్నాలను గుర్తించిన (SSA) తన లక్ష్యాల సాధనకు ఆచరించే స్థాయిలలో (operational level) కార్యక్రమాల అమలు కోసం వాటి సేవలను వినియోగిస్తుంది. ప్రస్తుతం వారితో భాగస్వామ్యం విజయవంతంగానడుస్తుంది. ఇది ఇలాగే కొనసాగిస్తూ, నూతన రంగాలలో వాటి భాగస్వామ్యానికి మార్గాలను అన్వేషిస్తుంది.

విద్యా విస్తరణకు అవసరమైన విద్యాకార్యక్రమాలను నిర్వహించుటలో (NGO) లు తీసుకుంటున్న చొరవ ప్రశంసించదగినది.

**స్వచ్ఛంద సంస్థల/ఏజెన్సీల పాత్ర:**

ఎ) పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీలు, పంచాయితీరాజ్ సంస్థలకు రెగ్యులర్ శిక్షణ నిచ్చివారి సామర్థ్యాలను పెంచడం.

బి) విద్యాపాలసీలు, ప్రణాళిక, SSA నిర్వహించే కార్యక్రమాలు అమలు వాటి ప్రభావంపై పరిశోధనలు చేపట్టడం.

సి) పాఠశాలలు, శిక్షణా కేంద్రాలు, శిక్షణా కార్యక్రమాలు, విద్యాప్రణాళిక మరియు మదింపు యంత్రాంగాలను పర్యవేక్షించడం (movitring) పరిమణ మూల్యాంకనంగావించడం

డి) ఉపాధ్యాయులు వేధించకుండా నివారించడం మరియు వారి పనులకు వారు చక్కగా నిర్వహించేటట్లు చూడడం.

ఇ) విద్యాహామీ పథకం (EGS) , ప్రత్యామ్నాయ విద్య, నాన్‌రెసిడెన్సియల్ బ్రిడ్జ్ కోర్సులు (NRBCs) రెసిడెన్సియల్ బ్రిడ్జ్‌కోర్సులు (RBCs) వంటి కార్యక్రమాలను గ్రామీణ, పట్టణ, గిరిజన ప్రాంతాలలో అమలుచేయడం.

ఎఫ్) పాఠశాలల్లో పిల్లల నమోదు, వారి చదువుకొనసాగింపు, ప్రత్యేకించి బాలికలు, మైనార్టీలు, బలహీన, అననుకూల వర్గాలకు చెందిన పిల్లలకోసం స్థానిక సమాజం, సమాజాన్ని చైతన్యపర్చడం.

జి) పాఠశాలలు, స్థానిక సమాజాలలో ఆరోగ్యం, పరిశుభ్రత, సానిటేషన్‌కు సంబంధించిన కార్యక్రమాలను పిల్లలలోకి తీసికోనిపోవడం.

హెచ్) వికలాంగులు, ప్రత్యేక అవసరాలుగల పిల్లలకు సమ్మిళిత విద్యను అందించుటకు ప్రత్యేక సహకారం అందించడం.

ఐ) పాఠశాలలు, స్థానిక సమాజాలు వివక్షత లేనివిధంగా లౌకిక స్వభావం కలిగి అవి కొనసాగేటట్లు చూడడం.

జె) పాఠశాలలు/తల్లిదండ్రులు/స్థానిక సమాజాలకు ఏర్పడేసమస్యల సాధనకు సరైన విధంగా మార్గదర్శనం చేయడం.

## 8.8 ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు – సమాజం పాత్ర

సమాజాన్ని సంస్కరించడం, దాని పురోగతిలో విద్యా అతి ముఖ్యమైన పాత్రను నిర్వహిస్తుంది. సామాజిక న్యాయం, సాధికారతను పెంపొందించుటలో నాణ్యమైన బేసిక్ విద్య (ఎలిమెంటరీ విద్య) అందుబాటులో ఉండడం ఒక సాధనం. అందువలన సమాజంలో విద్యను అందించడంలో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుడు కీలక పాత్ర నిర్వహిస్తారు. కావున విద్యాహక్కు (RTE) ఉపాధ్యాయుని నియామకం, అర్హతలు, శిక్షణ; ప్రేరణపై అత్యంత ప్రముఖంగా పేర్కొంది. పాఠశాలలోను, స్థానిక సమాజంలోను ఉపాధ్యాయులు నిర్వహించే విధులు, బాధ్యతలను స్పష్టంగా చట్టం పేర్కొంది.

ఎ) పాఠశాల కృత్యాల నిర్వహణలో నాణ్యమైన విద్యను పెంపొందించడంలో సమాజ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం.

బి) పిల్లల/పాఠశాల ప్రగతిని తల్లిదండ్రులు, సమాజంలో పిల్లల గురించి సమీక్ష నిర్వహించడం.

సి) పాఠశాలల్లో పిల్లల నమోదును పెంచడం, వారు చదువుకొన సాగించేటట్లు చూడడం, డ్రాప్ అవుట్ రేటును ప్రత్యేకించి బలహీన, అననుకూల వర్గాలకు చెందిన వారిని కనిష్టానికి తగ్గించడంలో తల్లిదండ్రులు, సమాజ సభ్యులను నిమగ్నులను చేయడం.

డి) సమాజంలో లింగ సమానత్వం, లౌకిక భావాన్ని పెంపొందించడం, బాలల హక్కులను కాపాడడం.

ఇ) ప్రభుత్వం తేచ్చే చట్టాలు, పథకాలు, ఇతర ఏజెన్సీలు చేస్తున్న పథకాలను గురించి తెలియజెప్పడానికి సమాజ సభ్యులను చైతన్య పరచడం.

ఎఫ్) సామాజిక కార్యకలాపాలలో అనగా తల్లిదండ్రులు, సమాజ సమావేశాలలో పాల్గొని సమాజ సభ్యులతో పరస్పర ప్రతి చర్యలు జరపడం, విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత, రక్షణ / భద్రత, సానిటేషన్‌కు సంబంధించి వారి అభిప్రాయాలను అవగాహన చేసుకొని తగిన సూచన లివ్వడం.

జి) పాఠశాల అభివృద్ధి కోసం స్థానిక అధికారులు, సమాజం చేపట్టే కార్యకలాపాలకు సహకరించడం, వాటిని సమన్వయ పరచడం.

## 8.9 సారాంశం

భారతదేశంలో విద్య ఎదుగుదలకు అనేక విద్యా చట్టాలు, విధి విధానాలు చేయబడినాయి, ప్రారంభించబడినాయి. NPE-1968, 1986 మరియు దాని POA 1992 UEE సాధనకు తమ నిబద్ధతను చాటుకున్నాయి. తదనుగుణంగా OB పథకం, MDM పథకం, DPEP వంటి అనేక పథకాలు ప్రవేశపెట్టబడినాయి. 2002లో 86వ రాజ్యాంగ సవరణ చట్టం చేయబడింది. దాని ప్రకారం 6 - 14 సం॥ల పిల్లలందరికి ఉచిత నిర్బంధ విద్యను రాజ్యం అందించాలి. ఈ రాజ్యాంగ సవరణకు ఫలితంగా 2002లో పార్లమెంటు విద్యను ఒక హక్కుగా చట్టం చేసింది ఈ చట్టం 1వ ఏప్రిల్, 2010 సం॥ నుండి అమలులోకి వచ్చింది.

పాఠశాలకు ప్రభుత్వ ఏజెన్సీలతో జరిగే పరస్పర ప్రతి చర్యలకు సంబంధించి ఉదాహరణలు అనేకం ఉన్నాయి. అవి వార్షిక క్రియాశీల ప్రణాళిక మరియు బడ్జెట్ - గ్రాంటుల స్వీకరణ, పాఠశాలల పర్యవేక్షణ, వాటికి సహాయం, డైస్‌డాటాను సేకరించుట, వినియోగించుట, నియామకాలు, శిక్షణలు మొదలగునవి. NCERT, NCTE, NUEPA, NCPCR, SCPCR, SERT మొదలగున్నవి ఇతర ముఖ్యమైన ఏజెన్సీలు. సమాజ సంస్కరణలో కీలక పాత్ర పోషించే విద్యకు దాని ఆశయ సాధనలో స్వచ్ఛంద సేవ సంస్థల పాత్ర ముఖ్యమైనది.

## 8.10 సంప్రదింపు గ్రంథాలు


- Role of various agencies under Sarva Siksha Abhiyan . http://ssa.nic.in/ Accessed on 26th November 2011.
- Relationship between Right to Education and Sarva Siksha Abhiyan. RTE_SSA_Final Report(1) Overview of the education system in India .http://www.education.nic.in Accessed on 26th November 2011.
- Role of voluntary organizations in helping schools and governments in implementing the programmes under Sarva Siksha Abhiyan.www. pratham.org Accessed on 1st December 2011.
- Sample of the DISE report card and how it can be utilized by teachers. http://www.dise.in/Accessed on 2nd December 2011.
- About NCERT's role in elementary education. http://aises.nic.in/aboutncert Accessed on 1st December 2011.
- Role of NCPCR protecting right of children in schools. http://ncpcr.gov.in/ Accessed on 1st December 2011.
- CHENNAI, October 20, 2011, Grievance redress mechanism for child rights cases soon. http://www.thehindu.com/news/cities/Chennai/ article2554381.ece
- http://www.childlineindia.org.in/State-Commission-on-the-Protection-of-Child-Rights.htm
- www.schoolreportcards.in/Aboutdise.html Accessed on 7th December 2011.
- Responsibilities of School, http://rtemonitoringcell.info/rte-primer-responsibilities-of-schools/Accessed on 7th December 2011.
- District Elementary Education Office , http://ludhiana.nic.in/dept/ dept_deo_ele.html Accessed on 7th December 2011.


## 8.11 అభ్యసన కృత్యాలు

1. SSA మౌళిక లక్షణాలను చర్చించండి.
2. CRC ల పాత్రను వివరించండి.
3. ఈ కింది వాటికి సంక్షిప్తంగా సమాధానాలు రాయండి.

   • NCERT • NCTE • SCERT • DIET